నగరంలో దీపావళి సందడి

-మండుతున్న టపాసుల ధరలు
-పెరిగిన ధరలతో కొనుగోలుదారుల అవస్థలు
-కనువిందు చేస్తున్న మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలు
-ఫ్యాన్సీ విద్యుత్ దీపాలు ఇళ్లకు, దుకాణాలకు అలంకరణ

హైదరాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: రెండు మూడు రోజులుగా నగరంలో రాత్రైతే చాలు అక్కడక్కడా డాం.. డూం.. అంటూ టపాసులు పేలుతున్నాయి. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే దీపాలవళి సందడి ప్రారంభమైంది. రోడ్డుపక్కన ఎక్కడ చూసినా టపాసుల దుకాణాలు వెలిశాయి. మిరుమిట్లు గొలిపే లైట్లతో టపాసులు కొనుగోలు చేసేవారిని ఆకర్శిస్తున్నారు వ్యాపారులు. కొందరు తమ ఇళ్లను కూడా ప్రత్యేకంగా తీర్చిదిద్దేందుకు సిద్ధమయ్యారు. పూల అలంకరణ, చిన్నచిన్న విద్యుత్ బల్బుల అలంకరణకు ఏర్పాట్లు జరుపుకుటుంన్నారు. దీపావళి పండుగను సంబరంగా జరుపుకోవడం కోసం ఒకవైపు ఏర్పాట్లు జరుపుకుంటుండగా పెరిగిన ధరలతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. దీపావళికి సంబంధించి ఏ వస్తువు కొనాలన్నా పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. గతేడాదికి, ఇప్పటికి దరళను పరిశీలిస్తే దాదాపు 30శాతం నుంచి 50శాతం పెరిగినట్లు చెప్పుకుంటున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలతో జనాలు ఇబ్బందులు పడుతుండగా దీపావళి పండుగకు సిద్ధమవుతుండగా వీటి ధరలు కూడా భారీగా పెరిగిపోవడంతో తెల్లమోహం వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.

పెరిగిన టపాసుల ధరలతో....

దీపావళిని ఘనంగా జరుపుకోవాలని భావించిన వినియోగదారులు టపాపాసుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో వెనుకంజ వేస్తున్నారు. టపాసుల అమ్మకందారులు టపాసుల రకాలను బట్టి డబ్బాలు, కేజీల రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. చిన్నచిన్న వస్తువులు డబ్బాల రూపంలో అమ్మకాలు జరుపుతుండగా, ఫ్యాన్సీ టపాసులు, వెలుగులు విరజిమ్మే, హైడ్రోజన్, లక్ష్మీ, తారాజువ్వలు లాంటివి కేజీల రూపంలో విక్రహిస్తున్నారు. కొన్నిచోట్ల అన్ని రకాల టపాసులు కేజీల రూపంలో అమ్మకాలు జరుపుతున్నారు. గతేడాది కేవలం రూ. 3వందలు ఉన్న టపాసులు ఈయేడు రూ. 450, నుంచి 5వందలకు విక్రహిస్తున్నారు. కొన్ని రకాల టపాసులు కేవలం రెండు వందలు ఉన్నవి కూడా 4వందలకు విక్రహిస్తున్నారు. కేజీ 5వందలకు లభించినవి ఇప్పుడు కొన్నిచోట్ల 9వందలు ఉండగా మరోచోట వెయ్యి పలుకుతున్నాయి. ముఖ్యంగా హైడ్రోజన్, చిచ్చుబుడ్లు, రంగురంగుల వెలుగులు విరజిమ్మే తారాజువ్వలు, బుల్లెట్‌బాండ్‌లు, ఫ్యాన్సీ టపాసులు వెల రూపాయల్లో ధరలు పలుకుతున్నాయి. ఫ్యామిలి ప్యాక్‌లు, గిఫ్ట్‌ప్యాక్‌ల ధరలు ఎంతమాత్రం అదుపులో లేవని కొనుగోలుదారులు చెబుతున్నారు. దీపావళి పండుగ సరే టపాసులు ఏం కొంటాం, ఏం కాలుస్తాం అంటు నీరసంగా చెబుతున్నారు. కొందరేమో పిల్లల వత్తిడి తట్టుకోలేక తప్పనిసరి పరిస్థితిలో కొనక తప్పడం లేదని అంటున్నారు. ముఖ్యంగా గిఫ్ట్‌ప్యాక్‌లు, ఫ్యామిలి ప్యాక్‌లు, ఫ్యాన్సీ టపాసుల ధరలు కొనె పరిస్థితి లేదని చెబుతున్నారు. రూ. 5వేలు, పదివేలు, రెండు వేలు ఇలా వేలల్లోనే ధరలు మండిపోతున్నాయంటున్నారు. ఇక లడీలు అని పలికే థౌజండ్, టెన్ థౌజండ్, ఏక్ లాక్‌వాలా లడీల ధరలు ఆకాశాంనంటాయని అంటున్నారు. వీటిని కొనే పరిస్థితి లేదని నీరసిస్తున్నారు. ఇదిలా ఉండగా టపాసుల ధరలను అంచా వేయడానికి కూడా లేకుండా ప్యాకింగ్‌లపై అమ్మకాల ధరలు ఒకరకంగా ఉంటే ఎంఆర్‌పీ ధరలు మరోలా ఉంటున్నాయి. వంద రూపాయల వస్తువు ధరలు ఎంఆర్‌పీ చూసే దాదాపు రూ. 5వందలు, 4వందలు ఉంటున్నాయి. అమ్మకం దారులు వీటిని చూపించి డిస్కౌంట్‌లో అమ్ముతున్నామని మభ్యపెడుతున్నారు. ఎంఆర్‌పీ ధరలు వేల రూపాయలు ముద్రించి ఉంటే వాటిని వందల రూపాయల్లోనే అమ్ముతున్నారు. అందువల్ల అసలు ధరలను అంచనా వేయలేకతున్నామని, దీని ధర ఇంతే అని అనలేకపోతున్నామని చెబుతున్నారు. తయారీదారులు ఇలా ధరలను ముద్రించడం వల్ల కూడా నియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెబుతున్నారు.

కొనుగోలు దారులతో పోటెత్తిన ట్రూప్ బజార్....

దీపావళి పండుగను పురస్కరించుకొని ఇళ్లు, దుకాణాలు, ఇతర బడా వ్యాపారాలు జరిపేవారు వారివారి వ్యాపారా పరిసరాలను రంగురంగుల విద్యుత్ దీపాలలో అలంకరించడానికి ఏర్పాట్లు జరుపుకుంటున్నారు. విభిన్నమైన రూపంలో పక్కవారి కంటే అత్యుంగా తమ దుకాణాలు, ఇళ్లు అందంగా ముస్తాము చేసుకోవాలని పోటీ పడుతున్నారు. ఇందుకోసం కొందరు ఖర్చుకు వెనకాడకుండా ఖరీదైన విద్యుత్ దీపాలను అమర్చుకుంటున్నారు. అయితే ఇందుకోసం చాలామంది ట్రూప్ బజార్‌ను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం కిటకిటలాడుతోంది. విద్యుత్ పరికరాలు అమ్మకాలు జరిపే దుకాణాలు కొనుగోలు దారులతో సందడిగా ఉంటున్నాయి. క్షణం తీరికలేకుండా అమ్మకం దారులు వస్తువులను విక్రహిస్తున్నారు. దీంతో ఇక్కడ వాహనాలు, జనాలతో కిక్కిరిసిపోతున్నారు. ఎంతో ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలు మార్కెట్‌లో కనువిందు చేస్తున్నాయి. వినియోగదారులు పోటీలు పడి మరి కొంటున్నారు. కేవలం రూ. 50 నుంచి మొదలుకొని వేల రూపాయల విలవుచేసే వస్తువులు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఒక మహిళలు ఎంతో ఇష్టంగా మక్కువతో ఏర్పాటు చేసుకొనే బొమ్మల కొలువు కవాల్సిన బొమ్మల అమ్మకాల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. ఖరీదు ఎంతైనా బొమ్మలను ఎంతో ఇష్టంగా కొంటున్నారు.

హైదరాబాద్ వార్త

విజృంభిస్తున్న చికున్‌గున్యా

-ఒళ్లునొప్పులతో బాధపడుతున్న రోగులు
-గాంధీ,నిలోఫర్,ఫీవర్ ఆసుపత్రులకు పెరుగుతున్న కేసులు
-చిన్నారులపై సీజన్ వ్యాధుల దాడి

హైదరాబాద్, అక్టోబరు 29 ప్రభాతవార్త

అప్పుడెప్పుడో తీవ్రంగా విరుచుకుపడిన చికున్‌గున్యా ఇప్పుడు మరోసారి పంజా విసురుతోనంది. నగరంలో డెంగీ కన్నా ఎక్కువగా విజృంభిస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ చుట్టబెడుతోంది.అంత ప్రమాదకరమైంది కాదు. ప్రాణాంతకమైందీ కాదు. కానీ జ్వరం, ఒళ్లు, కీళ్లనొప్పులతో చికున్‌గున్యా తీవ్రంగా వేధిస్తుంది. అంగుళం కూడా కదల్లేనంతగా మనిషిని బంధించేస్తుంది. జ్వరం తగ్గినా నొప్పులు దీర్ఘకాలం కొనసాగుతూ వస్తాయి. గున్యా నుంచి కోలుకోవటానికి ఎక్కువ రోజులు పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల్లో కీళ్ల నొప్పులు దీర్ఘకాలం వెంటాడుతున్నాయి.ఈ జబ్బు ఆల్ఫావైరస్‌ల జాతికి చెందిన చికున్‌గున్యా వైరస్‌తో సంక్రమిస్తుంది. ప్రధానంగా ఈడిస్ ఈజిప్టై, ఈడిస్ ఆల్బోపిక్టస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఇన్‌ఫెక్షన్ గలవారిని కుట్టిన దోమ మరొకరిని కుట్టినప్పుడు వైరస్ ఇతరులకు సోకుతుంది. తొలిసారి ఈ జబ్బు 1952లో టాంజానియాలో బయటపడింది. అక్కడి భాషలో చికున్‌గున్యా అంటే ముందుకు వంగించేది అని అర్థం. తీవ్రమైన కీళ్ల నొప్పులతో మనిషిని నిజంగానే ముందుకు వంగించేస్తుంది మరి.

చిగున్‌గున్యా లక్షణాలు..

చికున్‌గున్యాలో ఉన్నట్టుండి, హఠాత్తుగా 102 డిగ్రీల కన్నా ఎక్కువ తీవ్రతతో జ్వరం వస్తుంది. అనంతరం తీవ్రమైన కీళ్లు, కండరాల నొప్పులు మొదలవుతాయి. చిన్న కీళ్లు ఎక్కువగా ప్రభావితం అవుతాయి. ప్రధానంగా చేతులు, మణికట్టు, కాళ్లు, మడమలు, భుజాల్లో నొప్పి ఉంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. తీవ్ర జ్వరం, నొప్పులతో మనిషి అంగుళం కూడా కదల్లేడు. ఆడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. నొప్పులు ఉదయం పూట మరింత ఎక్కువగా ఉంటాయి. కొందరికి చర్మం మీద దద్దు, దురద కూడా ఉండొచ్చు. చాలా మందికి నల్లటి మచ్చలు వస్తాయి. ఇవి ముఖ్యంగా ముక్కు మీద కనిపిస్తుంటాయి. జ్వరం ఒకట్రెండు రోజుల్లోన్ల తగ్గుతుంది గానీ నొప్పులు ఎక్కువకాలం కొనసాగుతాయి. గున్యా వైరస్ గల దోమ కుట్టాక కొందరికి రెండు రోజుల్లోనే లక్షణాలు బయటపడొచ్చు. కొందరికి 12 రోజుల తర్వాత కనిపించొచ్చు.

డెంగీ, చికున్‌గున్యా ఒకటేనా..

జ్వరం వచ్చిన తొలిరోజుల్లో డెంగీ, చికున్‌గున్యా



ఒకేలా ఉంటాయి కాబట్టి నొప్పి మందులు వాడకపోవటమే మంచిది. పారాసిటమాల్ మాత్రలు వేసుకుంటే చాలు. గున్యా నిర్ధారణ అయ్యాక ఐబూప్రొఫెన్, డైక్లోఫెనాక్ వంటి ఎన్ఎస్ఏఐడి రకం నొప్పి మందులు వాడుకోవచ్చు. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటం ముఖ్యం. తగినంత నీరు, ద్రవాలు తీసుకోవాలి. బాగా విశ్రాంతి తీసుకోవాలి. నొప్పులు మరీ అంతగా వేధిస్తే ట్రెమడాల్ ఉపయోగపడుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. వైరస్ వారం వరకూ రక్తంలో ఉంటుంది కాబట్టి రోగనిరోధక శక్తిని తగ్గించే స్టిరాయిడ్ల వంటి మందులేవీ ఇవ్వరు. కొందరిలో వారం, రెండు వారాలు దాటినా నొప్పులు తగ్గక పోవచ్చు. కొందరు ఏమాత్రం నడవలేరు, చక్రాల కుర్చీకే పరిమితం అవుతారు కూడా. ఇలాంటి వారికి తక్కువ మోతాదు స్టిరాయిడ్లు, హైడ్రాక్సీక్లోరోక్విన్ సల్ఫేట్ ఉపశమనం కలిగిస్తాయి. ప్రస్తుతం డెంగీ, గున్యా జ్వరాలు రెండూ విజృంభిస్తున్నాయి. కొన్ని లక్షణాలు పోలి ఉండటం వల్ల కొందరు గున్యాను డెంగీగానూ పొరపడుతుంటారు. ఇవి ఒకేరకం దోమలతో వ్యాపించినప్పటికీ రెండూ వేర్వేరే చికున్‌గున్యా వచ్చిన తొలి రోజుల్లో తెల్ల రక్తకణాలు తగ్గుతాయి. డెంగీలో మాదిరిగా ప్లేట్‌లెట్లు తగ్గటం అరుదు. రక్తపోటు పడిపోవటం, ప్లాస్మా లీకవటం, రక్తస్రావం, షాక్‌లోకి వెళ్లటం వంటి తీవ్ర సమస్యలేవీ ఉండవు.

నిర్ధారణ..నివారణ ఎలా ?

చికున్‌గున్యా ప్రాణాంతకం కాదు గానీ దీర్ఘకాలం నొప్పులతో వేధిస్తుంది. వయసు బాగా మీద పడినవారికి, చిన్న పిల్లలకు లక్షణాలు, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. వృద్ధుల్లో కొందరికి ఆరు నెలలు, కొన్ని ఏళ్ల వరకూ నొప్పులు ఉండొచ్చు. కీళ్లవాతం మాదిరిగానే ఉదయం లేవగానే కీళ్లు బిగుసుకుపోవటం. కీళ్ల వాపు కనిపిస్తాయి. అందుకే కొందరు దీన్ని కీళ్లవాతంగానూ పొరపడుతుంటారు. కీళ్లవాతం చాలా వర కూ 20లో, 30ల్లోనే బయటపడుతుంది. గన్యా ఎప్పుడైనా రావొచ్చు. ఇందులో తీవ్ర జ్వరంతోనే కీళ్ల నొప్పులు మొదలవుతాయి. కాబట్టి వీటిని తేలికగానే గుర్తించొచ్చు. చాలా చాలా అరుదుగా గుండె, మెదడు, కాలేయం, నాడీ వ్యవస్థలు ప్రభావితం కావొచ్చు. చాలా వర కూ లక్షణాలతోనే గన్యాను గుర్తించొచ్చు. మొదట ్వారంలో పీసీఆర్ పరీక్షతో దీన్ని విర్ధారిస్తారు. లక్షణాలు మొదలైన వారం తర్వాత అయితే ఐజీఎం యాంటీబాడీ పరీక్షతో నిర్ధారిస్తారు.గన్యా నొప్పులకు మరీ ఎక్కువ వేడి కాపడం తగదు. దీంతో కీళ్ల వాపు మరింత ఎక్కువవుతుంది. ఫిజి యోథెరపీ నెమ్మదిగా చేయాలి.మన దేశంలో ఇంకా గన్యా టీకా లేదు. అమెరికాలో అందుబాటు లో ఉంది. గన్యా ప్రబలంగా ఉండే దేశాలకు వెళ్లే వారికి అక్కడ దీన్ని ఇస్తున్నారు. మనదేశంలో భారత్ బయోటెక్ సంస్థ దీనికి టీకా అభివృద్ధి చేయటానికి పరిశోధనలు చేస్తోంది.దోమలు కుట్ట కుండా చూసుకుంటే గన్యాను పూర్తిగా నివారిం చుకోవచ్చు. ప్రత్యేకమైన ఆహార నియమాలేవీ అవసరంలేదు. వేళకు భోజనం చేయాలి. సమతు లాహారం తినాలి. బొప్పాయి, కివీ పండ్ల వంటివే వీ గన్యాను తగ్గించేందుకు దోహదపడతాయని వై ద్యులు పేర్కొంటున్నారు.పొడవాటి చొక్కాలు, ప్యాంట్లు, సాక్సులు ధరించాలి. దోమలను తరిమే రిపలెంట్లు, లేపనాలు వాడుకోవాలి. మంచానికి దోమతెర కట్టుకోవాలి. ఈ దోమలు మంచి నీటిలో పెరుగుతాయి కాబట్టి ఇంట్లో నీటిని నిల్వ చేసే పాత్రల మీద మూత పెట్టాలి. పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, కొబ్బరి చిప్పల వంటి వాటిల్లో నీరు నిల్వ ఉండనీయొద్దు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పనితీరుపై విద్యార్థులకు అవగాహన

బేగంపేట టీటీఐ ఆవరణలో విధ్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల పనితీరు,వారు వాడుతున్న పరికరాలపై అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఇన్స్‌పెక్టర్ రామ్‌చందర్.

బేగంపేట అక్టోబరు 29,ప్రభాతవార్త

విధ్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలని,రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఇన్స్‌పెక్టర్ వి.రామ్‌చందర్ అన్నారు.మంగళవారం బేగంపేట టీటీఐ ఆవరణలోని హీరో పార్క్‌లో ఉద్భవ,మమతా హైస్కూలు పాఠశాలల విధ్యార్థులకు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పనితీరు,ట్రాఫిక్ పోలీసులు ఉపయోగిస్తున్న పరికరాలపై అవగాహన కల్పించారు.హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్,ట్రాఫిక్ అడిషినల్ సీపీ విశ్వప్రసాద్‌ల ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఇన్స్‌పెక్టర్ రామ్‌చందర్ తెలియజేసారు.ట్రాఫిక్ పోలీసులు ఉపయోగించే ట్యాబ్‌లు, బారికేడ్స్,రిఫ్లెక్షన్ జాకెట్లు,మ్యాన్‌ప్యాక్‌ల పనితీరు గురించి విధ్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ రామ్ చందర్ మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపవద్దని,అలా ఎవరైనా వారికి వాహనాలు ఇచ్చినట్లైతే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.చిన్న తనం నుంచే విధ్యార్థులకు ట్రాఫిక్ పైన అవగాహన కల్పించాలన్నారు.అంతే కాకుండా రోడ్డు బధ్రత,నియయాల గురించి వారి బోధనాంశాలలో కూడా చేర్చాలని అన్నారు.రహదారులపై నడుస్తున్న సమయంలో,వాహనాలపై ప్రయాణిస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో 200మంది విధ్యార్థులు,హెడ్‌మిస్ట్రిస్,వారి సిబ్బంది, బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య,హెచ్ సీ శ్రీకృష్ణ,హీరో మోటార్స్ సూపర్‌వైజర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైన బిటెక్ విద్యార్థి

అడ్డగుట్ట,అక్టోబర్ 29 ప్రభాతవార్త:

ఆన్‌లైన్ బెట్టింగ్ మోజులో పడి పూర్తిగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలకు బలైతున్న సంఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఆన్‌లైన్ బెట్టింగ్ పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికి యువకుల్లో మార్పు రావడం లేదు. ఇదిలా ఉండగా వరంగల్ జిల్లాలో మరో యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బలై వర్ధన్నపేటకు చెందిన గణేష్ 22 బిటెక్ విద్యార్థి ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే విధంగా హైదరాబాద్‌లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పెట్టింగ్ యాప్‌కు అలవాటుపడి స్నేహితుల దగ్గర అప్పులు చేశాడు. బెట్టింగ్‌లో తీవ్రంగా నష్టపోయి అప్పులు తీర్చలేక ఈ నెల 23న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో మృతి చెందాడు.

మోమోస్ కల్తీ ఘటనపై స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

-పూర్తి సమాచారం సేకరించాం..
-నిందితులపై చట్ట ప్రకారం చర్యలు

పంజగుట్ట, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):

బంజారాహిల్స్ నందినగర్‌లో మోమోస్ తిని ఓ మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే.మరికొంతమంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మోమోస్ షాప్ నిర్వహిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ ఘటనపై జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మీకాంత్ స్పందించారు. మోమోస్ తిని అస్వస్థతకు గురయ్యారని ఇన్ఫర్‌మేషన్ వచ్చింది..సమాచారం వచ్చిన వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారిని పంపించి విచారణ చేయించామని ఆయన తెలిపారు. వారాంతపు సంతలో స్ట్రీట్ వెండర్ వద్ద మోమోస్ తిన్నారనే సమాచారం తెలిసిందన్నారు. పోలీసుల సహకారంతో ఆ మోమోస్ తయారుచేసే లొకేషన్‌ను పట్టుకున్నామని పేర్కొన్నారు. చింతల్‌బస్తీలో ఒక ఇంట్లో మోమోస్ తయారు చేస్తున్నారని గుర్తించడం జరిగిందన్నారు. అక్కడ అపరిశుభ్రంగా ఉండడంతో పాటు అనుమతిలేకుండా నిర్వహించడాన్ని తమ సిబ్బంది గుర్తించారని లక్ష్మీపతి తెలిపారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు.

దీపావళికి సొంతూళ్లకు వెళ్లుతున్న నగర ప్రజలు

-రైల్వే స్టేషన్లు బస్టాండ్లు కిటకిట
-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు భారీగా పెరిగిన రద్దీ

తార్నాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త: దీపావళి పండుగ నేపథ్యంలో నగర ప్రజలు మరోసారి సొంతూళ్లకు తరలుతున్నారు. దీంతో నగరంలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు భారీగా రద్దీ పెరిగింది. సొంతూళ్లకు బాటపట్టడంతో స్టేషన్ పరిసర ప్రాంతాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రద్దీకి తగ్గ బస్సులు, రైలు సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ఫుల్ రష్‌లోనే జర్నీ చేయాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు ఉత్తర భారతానికి వెళ్లే ప్రయాణికులకు కేంద్రంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఉంది. దీపావళి భారతీయులు ఘనంగా జరుపుకుంటారు. దీంతో స్టేషన్‌లోని ఫ్లాట్ ఫామ్‌లన్ని రద్దీగా కనిపిస్తున్నాయి. నిత్యం లక్షలాదిగా జనం సొంతూళ్లకు వెళ్లుతున్నారు. ఉప్పల్ చౌరస్తా, ఎల్‌బీనగర్, అమీర్‌పేట్, కుకట్‌పల్లి తధితర ప్రాంతాల్లో సొంతూళ్లకు వెళ్లే జనంతో ఆర్టీసీ బస్సులు, ప్రవేట్ బస్సులు రద్దీగా కనిపిస్తున్నాయి.

చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరంలో ప్రారంభమైన దీపావళి మహోత్సవాలు

దీపావళీ సందర్భంగా అందంగా అలంకరించిన చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం

చార్మినార్,అక్టోబరు 29 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో మంగళవారం నుంచి అత్యంత వైభవంగా దీపావళీ మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి.పలువురు ప్రముఖులు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీపావళీ మహోత్సవాలు సందర్భంగా శ్రీ భాగ్యలక్ష్మీమందిరాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు.జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన లక్ష లాది మంది భక్తులు అమ్మ వారి దర్శనం కోసం వస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండ మందిరం తరుపున అన్ని ఏర్పాట్లు చేశారు.మందిరంలో మంగళవారం ధంతేరస్ పూజలు జరిగాయి.30వ తేదీన నరక చతుర్ధశి,31వ తేదీన శుభ దీపావళీ,లక్ష్మీ పూజ,అమ్మవారి ఖజానా పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ వెల్లడించారు.

ఇంద్రసేనారెడ్డికి ఘన నివాళులర్పించిన నాయకులు

హైదరాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డికి రాజకీయ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఇంద్రసేనారెడ్డి అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 27.వ,తేదీన మరణించారు. సోమవారం సాయత్రం నల్లకుంట శంకరమఠం మార్కెట్ రోడ్డులో ఉన్న ఆయన స్వగృహానికి పార్థివ దేహంను తీసుకు వచ్చారు. బంధువులు, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి వచ్చి నివాళులు అర్పించారు. మంగళవారం మైహోం అధినేత రామేశ్వర్‌రావ్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావ్, మాజీ రాజ్య సభ సభ్యులు ఎంఎ.ఖాన్, ఎమ్మెల్సీ కొందండరామ్, భాను ప్రసాద్, మాజీ మంత్రి చంద్రశేఖర్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఇంచార్జి సుధాకర్‌రెడ్డి, దైవజ్ఞశర్మ, బిసి కమీషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, టామ్‌కాం మాజీ చైర్మన్ రంగారెడ్డి, టిపిసిసి కార్యదర్శులు యాదగిరిగౌడ్, అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, ఓబిసి వైస్ ఛైర్మన్ సుభాష్, ఎపిసిసి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శ్యామ్‌రావ్, సేవాదళ్ మాజీ చీఫ్ ఆర్గనైజర్ సుబ్రహ్మణ్యం, నల్లకుంట కార్పోరేటర్ అమృత, మాజీ కార్పోరేటర్లు రాంబాబు, జగన్, శ్రీదేవి, సన్‌షైన్ ఆసుపత్రి ఎండి గురువారెడ్డి, రెడ్డి సంఘాల ప్రతినిధులు విజాతరెడ్డి, నాయకులు రామ్మోహన్‌రావ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,

మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత్‌రావ్.

కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నివాళులు అర్పించి, కుటుంబ సబ్యులను ఓదార్చారు. జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద కుమారుడు డాక్టర్ వెంకట ప్రసాద్‌రెడ్డి తండ్రి చితికి నిప్పంటించారు. ఈ కార్యక్రమంలో మృతుడి సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హరినాథ్‌రెడ్డి, ఆనంద దంపతులు, మృతుడి భార్య అరుణ, కుమారుడు వెంకట ప్రసాద్‌రెడ్డి, కుమార్తె డాక్టర్ అంజన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చెరువులు కబ్జా

-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులు కబ్జా అవ్వలేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చెరువులు కబ్జాలకు గురయ్యాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నగరంలోని అన్ని చెరువుల విస్తీర్ణం, ఆక్రమణలను ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసిన నేపథ్యంలో.. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో చెరువులు కబ్జా అవ్వలేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కూకట్‌పల్లిలో చెరువులు కబ్జాకు గురయ్యాయని, అప్పటికే చెరువుల్లో ఇండ్లు ఏర్పడి ప్రజలు నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖమంత్రి మల్లు భటి విక్రమార్క ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసిన హైదరాబాద్ నగరంలోని అన్ని చెరువుల విస్తీర్ణం సమాచారం అంతా తప్పుల తడఖా అని అన్నారు. ఇలాంటి తప్పుదోవ పట్టించే సమాచారంతో ప్రజలను అయోమయానికి గురి చేస్తూ హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కూకట్‌పల్లిలోని 9 చెరువులపై రైట్ టూ ఇన్ఫర్మేషన్ చట్టం ద్వారా చెరువులపై పూర్తి సమాచారాన్ని పొందారు. ఆర్థిక మంత్రి చెప్పిన దానికి, అధికారులు ఆర్టీఐ ద్వారా ఇచ్చిన సమాచారానికి పొంతన లేదన్నారు. గవర్నమెంట్ అధికారులు ఇచ్చిన సమాచారంలో గతంలోనే కొన్నేళ్ల కిందటే నివాసాలు ఏర్పడ్డాయని నేడు కూకట్‌పల్లిలోని 9 చెరువుల్లో బఫర్ జోన్‌లో నివాసాలు లేవని అధికారులే స్

కాంగ్రెస్ పార్టీని ఎదురులేని శక్తిగా తయారు చేస్తున్నాం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ కార్పోరేటర్ సాగర్‌గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఎదురులేని శక్తిగా తయారు చేస్తున్నామని శాసన సభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ కార్పోరేషన్‌కు చెందిన కొంత మంది కార్పోరేటర్ బి.సాగర్‌గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయంలో నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న వారికే ప్రజలు ఎన్నికల్లో అండగా ఉండి తమ ప్రతినిధిగా గెలిపించుకుంటారని తెలిపారు. నాయకుడు తలలో నాలుకవలే నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని సూచించారు. యువకుడు, ఉత్సాహవంతుడైన కార్పోరేటర్ సాగర్‌గౌడ్ నిత్యం ప్రజల ఇబ్బందులను నా దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరింపచేసుకుంటున్నాడన్నారు. సాగర్ ఓవైపు ప్రజలకు అండగా ఉంటూనే మరోవైపు పార్టీని పటిష్టం చేస్తున్న తీరు ముచ్చటగొలుపుతుందన్నారు. పదవుల కోసం రాజకీయం చేస్తామంటే కుదరదని, అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశించే ప్రతీ కార్యక్రమాన్ని స్థానికంగా విజయవంతం చేసిన నాయకులకు పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతీ కార్యకర్తకు పూర్తి అండగా నిలుస్తామని, ఏ ఇబ్బంది వచ్చినా మా దృష్టికి తీసుకు రావాలని ప్రకాశ్‌గౌడ్ సూచించారు.

దాతృత్వంను చాటుకుంటున్న మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్ మరోమారు తన దాతృత్వంను చాటుకున్నారు. గత పదేళ్ల నుంచి నిరుపేద యువతుల వివాహాల కోసం పుస్తెమెట్టెలు చేయిస్తూ, ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. సర్పంచ్ పదవి దిగిపోయి ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఆపన్న హస్తం ఇవ్వడంను మాత్రం మానడం లేదు. ఆపద ఉందని చేయిచాచి అడిగిన ప్రతీ ఒక్కరికి తనవంతు సహాయం చేసి పంపడమే ఆమెకు తెలుసు. ఇప్పటి వరకు తన వద్దకు వచ్చిన ఏ ఒక్కరిని కూడా వట్టిచేతులతో పంపించలేదు. తాజాగా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి తాండాకు చెందిన నిరుపేద కొండయ్య కూతురి చదువు కోసం ఆర్థిక సహాయం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, గైడ్లు ఇప్పించడంతో పాటు పరీక్షా కేంద్రాలకు వెళ్లి వచ్చేందుకు ఆటోలను ఏర్పాటు చేయడం, పేద యువతులకు పుస్తెమెట్టెలు చేయించడం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్‌కే చెల్లింది. నేను నమ్ముకున్న దేవుడు నాకు అన్ని రకాలుగా అండగా నిలిచాడని, నన్ను నమ్ముకొని ఉన్న వారికి నేను అండ గా ఉంటున్నానని, ఆ దేవుడి ఆశీర్వాదంతో ఈ ఆర్థిక సహాయం నిరాటంకంగా చేస్తూనే ఉంటానని స్వరూప యాదవ్ స్పష్టం చేశారు.

పోస్టు కార్డులతో నిరసన ఉద్యమం

పోస్టుకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు శ్రీనునాయక్, విద్యార్థులు

తార్నాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త: ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీనునాయక్ తలపెట్టిన పోస్టుకార్డుల ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీమేధా కళాశాల, బిజినెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సీఎంకు పోస్టుకార్డులు రాయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీనునాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలతో యువ వికాస్, టెన్త్ ఫాస్ అయిన వారికి రూ.50 వేలు, ఇంటర్ ఫాస్ అయిన వారికి లక్ష రూపాయలను, డిగ్రీ విద్యార్థులకు రెండు లక్షలు, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ.ఐదు లక్షలు ఇస్తామని మోస పూరిత హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించారని ఆరోపించారు. విద్యార్థుల ఫీజు బకాయిలను కూడ చెల్లించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. పోస్టుకార్డుల ఉద్యమంతోనైనా ప్రభు త్వం దిగిరావాలన్నారు. కార్యక్రమంలో ఒ.యూ విద్యార్థి నాయకుడు నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్,విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేద్దాం

సాయిబాబాను సత్కరిస్తున్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణాలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పి.సాయిబాబా పిలుపునిచ్చారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తెలంగాణాలో 17 పార్లమెంటు కమిటీలకు కన్వీనర్లను అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా తిరిగి నియమితులైన సాయిబాబాను సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మరియు తెలంగాణ రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతలను వమ్ముచేయకుండా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం అహర్నిశలూ పాటుపడుతున్న కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, ఎస్.ప్రకాష్, భిక్షపతి చారి, సి.విఠల్, దానం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశవాళీ క్రికెట్‌లో అల్‌రౌండ్ ప్రతిభ కనబరుస్తున్న టీఎన్ఆర్ మోహిత్

దేశవాళీ క్రికెట్‌లో ప్రతిభకనబరుస్తున్న క్రికెటర్ టీఎన్ఆర్ మోహిత్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

దేశవాళీక్రికెట్‌లో ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరుస్తున్న టీఎన్ఆర్ మోహిత్ అరుణాచల్ ప్రదేశ్ సీనియర్ పురుషుల జట్టులో క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన తడకమల్ల నర్సింగ్‌రాజ్ మోహిత్,టీఎన్ఆర్ మోహిత్‌గా పేరుపొందారు. మోహిత్ అరుణాచల్ ప్రదేశ్ సీనియర్ పురుషుల జట్టుకు 2024-25కు దేశీయ క్రికెట్ సీజన్‌కు అతిథి ఆటగాడిగా ఆడేందుకు సన్నద్ధమవుతున్నారు.తన 23వ ఏట 2023లో రంజిట్రోఫీ జట్టుతో సహా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కీలకమైన ఆల్‌రౌండర్ ప్రతిభను చాటిన ఆటగాడిగా నిలిచారు. ఏడేళ్ల వయస్సులో క్రికెట్ ఆటను ఆడటం ప్రారంభించిన మోహిత్ ప్రతిభ తక్కువ సమయంలోనే దేశీయ క్రికెట్ లోకానికి ప్రస్ఫుటమైంది. అతను 2018లో అండర్ 19 నేషనల్ స్కూల్ గేమ్స్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించారు. అదే విధంగా హైదరాబాద్ క్రికెట్‌లీగ్‌లో అతని బలమైన ప్రదర్శనలు అతనికి 2021-22 సీజన్‌లో సీకే నాయుడు ట్రోఫీ జట్టులో చోటు సంపాదించిపెట్టాయి. మాజీ బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ యంఎస్‌కే ప్రసాద్,హైదరాబాద్ వెటరన్ కన్వల్ జీత్ సింగ్‌లచే మెంటార్ చేయబడిన మోహిత్ నమ్మకమైన రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్‌గానూ, సమర్థుడైన కుడిచేతివాటం బ్యాట్స్‌మన్‌గా ఎదిగాడు. మోహిత్ తన వ్యక్తిగత నైపుణ్యాలతో పాటు జింబాబ్వే అండర్ 23 జట్టు,న్యూజిలాండ్ హాట్ హాక్స్ వంటి అగ్ర ప్రత్యర్థి ఆటగాళ్లకు వ్యతిరేకంగా యంఎస్‌కేప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ జట్టుకు కెప్టెన్‌గా నాయకత్వ సామార్థ్యాన్ని ప్రదర్శించాడు. అతని స్థిరమైన ఆల్ రౌండ్ ప్రదర్శనలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. క్రికెట్‌లో నిలదొక్కుకుంటూ ఒక్కోక్క అడుగు వేసుకుంటూ కీర్తి శిఖరాలకు ఎదుగుతున్న మోహిత్ తనదైన ముద్రవేసుకుంటున్నారు. అరుణాచల్ ప్రదేశ్ వెళ్లడంతో మోహిత్ హైదరాబాద్ రంజీ ట్రోఫీ జట్టులో ఆడిన అనుభవాన్ని సంపాదించారు.భారత దేశవాళీ క్రికెట్‌లో కొత్త సవాళ్లను స్వీకరిస్తూ, మైదానంలో విస్మృత ప్రభావాన్ని చూపే లక్ష్యంతో అతని ఆల్ రౌండ్ నైపుణ్యాలు, నాయకత్వం, సమర్థవంతమైన ఆటగాడిగా టీఎన్ఆర్ మోహిత్ ముందుకు సాగుతూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇటీవలే అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడి స్టేడియం గ్రౌండ్ బిలో సిక్కిం,అరుణాచల్ జట్లమధ్య జరిగిన రంజీట్రోఫీ మ్యాచ్‌లో టీఎన్ఆర్ మోహిత్ ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచారు. రెండో ఇన్నింగ్‌కు 35.2ఓవర్లలో 169 రన్స్ ఇచ్చి 9వికెట్లను పడగొట్టారు. ఇందులో 12.2 ఓవర్లు వేసిన మోహిత్ 3.08 ఎకనామితో 38 పరుగులు ఇచ్చి ఆరువికెట్లు తీసిన ఘనత మోహిత్‌కు దక్కింది. దీంతో మోహిత్ దేశీవాళీ క్రికెట్‌లో తనదైన శైలిలో ప్రతిభ కనబరుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం

బేగంపేట అక్టోబరు 29,ప్రభాతవార్త

ఆరోగ్య పరిరక్షణలో పురోగతి ఉన్నప్పటికీ బాగా చదువుకున్న వారు మరియూ సంపన్న వర్గాల్లో కూడా గుండె సంబంధ సంఘటనలతో పోలిస్తే బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవగాహన పరిమితంగానే ఉంది.చాలా మంది రోగులు స్ట్రోక్ లక్షణాలను పట్టించుకోకుండా విస్మరించడం కారణంగానే చాలా ఆలస్యంగా ఆసుపత్రులకు చేరుకుంటున్నారు. వరల్డ్ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం,మరియూ సకాలంలో వైద్య సేవలు ఎలా తీసుకోవాలనే ప్రాముఖ్యతను తెలియజేస్తూ మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సీహెచ్ గోపాల్,డాక్టర్ వినోద్‌కుమార్ ,డాక్టర్ నివేదితద సాయిచంద్రల ఆధ్వర్యంలో స్ట్రోక్ లక్షణాలు ఎలా ఉంటాయి,వాటిని ఎలా గుర్తించాలి ఎంత త్వరగా వైద్యసేవలు అందించాలనే విషయాలపై వైద్యులు అవగాహన కల్పించారు.స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స అనంతరం కోలుకున్న పేషెంట్‌కు అందించిన చికిత్సలను ఈ సందర్భంగా తెలియజేసారు.నిర్ధారణ కంటే నివారణ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు.రోజువారి వ్యాయామం,జీవనశైలిలో మార్పుల ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు.బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలను గుర్తిస్తే బిఫాస్ట్ చేయాలని సూచించారు.బి.బ్యాలెన్స్ తప్పడం,ఈ ఆకస్మిక దృష్టిలోపం,ఎఫ్ ముఖం ఒక వైపు వంగిపోవడం,ఏ చేతులు బలహీన పడటం,ఎస్.మాట్లాడటంలో ఇబ్బంది.టి.వెంటనే స్పందించడం అన్నారు.స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం చాలా ముఖ్యమైందన్నారు.ప్రతి నిమిషానికి మెదడులో మిలియన్ల కొద్ది నరాలు దెబ్బతినడం,జ్ఞాపక శక్తిని,పనితీరు శాశ్వతంగా కోల్పోయేలా చేస్తుందన్నారు. సరైన చికిత్స కోసం అత్యవసర సేవలు ఎంఆర్ఐ, సిటీ స్కాన్ ,బిసీయూ సేవలతో పాటు న్యూరాలజిస్ట్ ,న్యూరో సర్జన్ సిద్ధంగా ఉన్న ఆసుపత్రికి రోగిని తరలించాలని వారు తెలియజేసారు.

పరిశ్రమలు స్థాపించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి
-స్టూడెంట్ ట్రైబ్ వ్యవస్థాపకులు చరణ్ లక్కరాజు

అవంతి పీజీ కాలేజి ఫేర్‌వెల్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చరణ్ లక్కరాజు

హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త: విద్యార్థులందరూ స్వశక్తితో నూతన పరిశ్రమలు స్థాపించగలిగే స్థాయికి ఎదగాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జి చరణ్ లక్కరాజు సూచించారు. మంగళవారం అవంతి పీజీ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమం నారాయణగూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చరణ్ లక్కరాజు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ జహంగీర్, డాక్టర్ పి.మురళీధర్‌రెడ్డి లతో కలసి హాజరయ్యారు, ముందుగా అవంతి సంస్థల వ్యవస్థాపక అధినేత ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చరణ్ లక్కరాజు మాట్లాడుతూ విద్యార్థులు వినయవిధేయతలతో, విమర్శనాత్మక దృష్టితో ముందుకు సాగాలని అన్నారు. డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు కార్యసాధన దీక్ష ఉండాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. డాక్టర్ జహంగీర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం కలిగి, తమ లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. కళాశాల వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను కష్టపడి సాధించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్‌మెన్ సంక్షేమానికి మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి : శంకర్ రావ్

కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:

రైల్వే ట్రాక్ మెన్‌ల సంక్షేమం కోసం మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని మజ్దూర్ యూనియన్ నేత సి.హెచ్.శంకర్ రావ్ పిలుపునిచ్చారు. రైల్వే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం మజ్దూర్ యూనియన్ చేపడుతున్న పోరాటాల పట్ల ఆకర్షితులై ట్రాక్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్‌మూర్తి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌లతో పాటు మరి కొంత మంది ట్రాక్ మెన్‌లు మంగళవారం మజ్దూర్ యూనియన్ నేత శంకర్ రావ్ సమక్షంలో చేరారు. ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ నాయకులు శ్రీనివాస్, చిలుకు స్వామి, నర్సింహ్మారెడ్డి, సమ్మయ్య, వై.స్వామి, ఐలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బౌరంపేటలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

దుండిగల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీనగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి క్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్తకొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సలహాదారులు కామేశ్వర్‌రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, శ్యామ్, బాబీ, కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ని ప్రోత్సహిస్తారా.. ఇదేమి వైఖరి..? : కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీ గురించి తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న కామెంట్స్ పై తనదైన శైలీలో స్పందించారు సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జీ కోట నీలిమ. అనుమతి లేకుండా పార్టీ జరుగుతుందని సమాచారంతో పోలీసులు చర్యలు తీసుకోగా దానికి రాజకీయ కోణాన్ని ఆపాదించి పబ్బం గడుపుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అది కుటుంబ పార్టీ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యం సీసాలు, మత్తుమందు పరీక్షలో ఓ వ్యక్తికి పాజిటివ్ అని తేలినా, దానిని కవర్ చేసుకునేందుకు బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు మనం ఇచేనచ సందేశం ఇదేనా అని ప్రశ్నించారు. గ్రేటరన హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చుకునేందుకు అంతా కలిసి రావాల్సిందిపోయి వారికి మద్దతు ఇచ్చేలా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరికి అనుకూలంగా మాట్లాడుతున్నారో తెలుసన్నారు. గత పది సంవత్సరాల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో చట్ట విరుద్ధంగా డ్రగ్స్, రేవ్ పార్టీలు జరిగినా చర్యలు తీసుకోలేదు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంటే దానిలో కూడా తప్పును వెతకడం సరికాదన్నారు.

స్వామివివేకానంద నగర్ బస్తీ వాసులకు ఇందిరమ్మ ఇళ్ళు
-మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందిస్తున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త:

త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద స్వామివివేకానంద నగర్ బస్తీ వాసులకు నిర్మించి ఇచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ బస్తీవాసులకు న్యాయం చేయకుండానే బాధితుల ఇళ్ళను ఎలా కూల్చివేశారని ప్రశ్నించారు. ఇళ్ళను కూల్చిన ప్రదేశంలోనే రోడ్డు నిర్మిస్తున్నారని, బస్తీవాసులు రోడ్డు నిర్మాణానికి సంబంధించి కోర్టు ఆర్డర్ కాపీని చూపించాలని డిమాండ్ చేయడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు వెనుదిరిగారనిమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్‌తో సమీక్షించి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బస్తీ బాధితులు ఎంబి.కృష్ణ, శ్యామ్‌సుందర్, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు, తిలక్‌బాబు, బిజెపి నేతలు ఎం.ఉమేశ్, సాయికుమార్, అశోక్‌యాదవ్, జగదీష్, బాబ్జీ, పున్న సత్యనారాయణ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాపు బ్నిం అనుబంధాల పరిమళం బాపుగారితో నేను పుస్తకం

నాంపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త : భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ఉపదేశించినట్లుగా బాపు కృష్ణుడి స్థానంలో బ్నిం అర్జునుడి స్థానంలో ఉండి ఆ భగవద్గీతో పదేశం పొందుతున్నట్లు ఉంది బ్నిం రచించిన బాపుగారితో నేను పుస్తకం అన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి బాపుతో బ్నింకు ఉన్న అనుబంధానికి నిదర్శనం ఈ పుస్తకమని అభివర్ణించారు. పి.వి.నరసింహారావు భారత ప్రధానమంత్రి అయినప్పుడు ఒక తెలుగువాడు దేశప్రధాని అయినందుకు నాటి సమైక్య ఏపి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఆయన్ను సత్కరించుకొనేందుకు రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో అద్భుత బ్యాలేను అందించి సహాయం చేశారని, ఇచ్చేటప్పుడు గుర్తుపెట్టుకోవద్దు, తీసుకున్నప్పుడు మాత్రం మరచిపోకూడదు .... అని చాలామంది అన్నట్లు బ్నిం సహాయాన్ని మరచిపోలేమన్నారు. బాపు రమణ అకాడమీ (ఆత్రేయపురం, హైదరాబాద్) సౌజన్యంతో హాస్యానందం, అక్షజ్ఞ పబ్లికేషన్స్ సంయుక్త నిర్వహణలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవుపల్లి రామానుజరావు కళామందిరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు డా. సుదర్శన్, డా. ఓలేటి పార్వతీశం, దైవజ్ఞశర్మ, డా. ఉప్పలపాటి కుసుమ, బ్నిం, వెంకట్, రాము తదితరులతో కలిసి బ్నిం రచించిన బాపుగారితో నేను పుస్తకాన్ని, నామ రామాయణం తెలుగు, ఇంగ్లీషు వ్యాఖ్యానం పుస్తకం, ప్రముఖ కార్టూనిస్టు కమల్ గిరీశం కార్టూన్లు పుస్తకాలను ఆవిష్కరించి చివరిగా హాస్యానందం పత్రిక నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతులను ప్రదానంచేసి ప్రసంగించారు. సభకుముందు జయశ్రీ బృందంచే పాటల పందిరి, ఉమ దేవులపల్లి బృందంచే బ్నిం రచించిన జలసంరక్షణం (కాళీయ మర్దనం) నృత్యప్రదర్శనలు అద్భుతంగా జరిగి ఆహుతులను ఎంతగానో అలరించాయి.

బాపుగారితో నేను పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి, ఓలేటి, బ్నిం, ఝాన్సీ, కుసుమ తదితర అతిథులు

వేటూరి ప్రతి పాటా ఒక వజ్రం
-బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త: వేటూరి పాటలు సాహితీ సౌరభాలు,ప్రతి పాటా ఒక వజ్రం అని బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో స్వరకళ్యాణి ఆర్ట్స్ నిర్వహనలో 'ఇది నా ప్రియ నర్తన వేళ' పేరుతో వేటూరి సుందరరామమూర్తి రచించిన 'సినీ గీత గానం' జరిగింది. స్వరకళ్యాణి, స్వర భాస్కర్, రామలక్ష్మీ, జయరామ్, జ్యోతి, లత తదితరులు పాడిన పలు వేటూరి పాటలు మధురంగా ఆలపించారు. నాట్యగురువు నిహారిక శిష్యబృందం నైనిక, కిరణ్ తదితరులు 'అరిగిరి నందిని, 'దుర్గాస్తుతి'ని మనోహరంగా నర్తించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పాల్గొని కళాకారులను అభినందించారు. కిన్నెర సంస్థ అధినే త మద్దాళి రఘురామ్, శశిబాల, రఘురామ్, బద్రీనాథ్, శేఖర్, రామచంద్రరావు, రాధాకృష్ణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ప్రతిభ

క్రీడాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త:

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ నిర్వహించిన జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంప

రవి కాలనీలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : కొత్త సంజీవరెడ్డి

కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న రవికాలనీ అధ్యక్షుడు కొత్త సంజీవరెడ్డి తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు మహేంద్రహిల్స్‌రవి కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రవి కో-ఆపరేటీవ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు, ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలు ఎసక్రమంగా లేవని సిఈఓ దృష్టి ్టకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. రవి కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని సిఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవి కాలనీ ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు వి.శ్రీనివాస్ రావ్ పాల్గొన్నారు.

నవంబర్ 11న సికింద్రాబాద్ పట్టణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు

కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహా సభ నూతన అధ్యక్షుని ఎన్నికలు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు మర్యాల జగదీశ్వర్ తెలిపారు. మంగళవారం సికింద్రా బాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నవంబర్ 11వ తేదీన సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్ష పదవి ఎన్నికలు జరుగుతాయన్నారు. అందులో భాగంగా నవంబర్ 5వ తేదీన నామినేషన్లు ఉంటుందన్నారు. 6వ తేదీన ఉపసంహరణ, 11న పోలింగ్ ఉంటుందన్నారు. సాధ్యమై నంత వరకు అధ్యక్ష పదవి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశా లుం టాయన్నారు.

సంగీత నృత్య కళాశాలల పరీక్ష ఫలితాలు విడుదల

నిజాంపేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 13 ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలు, కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈ ఏడాది జూలైలో నిర్వహించిన డిప్లోమా, సర్టిఫికెట్ కోర్సులకు వివిధ అంశాలలో నిర్వహిం చిన వార్షిక పరీక్షల ఫలితాలను మం గళవారం విశ్వవిద్యాలయం విడుదల చేసింది. వర్సిటీ ఉపాధ్య క్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఫలితాలను ప్రకటిస్తూ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ ఫలితాలను తెలుగు విశ్వ విద్యాలయం వెబ్‌సైట్ తెలుగుయూనివర్సిటీ.ఏసీ.ఇన్ లేదా మనబడి. కో.ఇన్ లలో కూడా వీక్షించవచ్చని వర్సిటి పరీక్షల ని యంత్రాణాధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

గన్‌ఫౌండ్రి,అక్టోబర్ 29ప్రభాతవార్త: తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖలో విధులను నిర్వహించే ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువె ళ్లి పరిష్కరించేందుకుగాను తన వంతు కృషి చేస్తానని టి.సి.టి. ఎన్.జిఓ,అసోసియేషన్ అధ్యక్షులుగా నియమి తులైన మొహమ్మద్ రహెమత్‌అలీ అన్నారు.ఈమేరకు నాంపల్లిలోని అసోసియేషన్ కార్యాల యంలో ఆయన అధ్యక్షులుగా పదవి భాధ్యతలను చేపట్టారు.ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తామన్నారు. ఈకార్య క్రమంలోఅసోసియేట్ అధ్యక్షులు ప్రభుదాస్,నిర్వాహణ కార్యదర్శి జి.అదిత్య,మాజీ అధ్యక్షులు ఆర్.ప్రదీప్‌రెడ్డి,దేవులపల్లి శ్రీనివాస్,అబిడ్స్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్,బాసీర్,సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు కె.సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సి.వి ఆనంద్‌ను కలిసిన ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు

టిసిటిఎన్.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ రహ్మెత్‌అలీ సన్మానం

బేగంబజార్,అక్టోబర్ 29ప్రభాతవార్త: వచ్చే జనవరి2025 సంవత్సరానికి నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు అనుమతి కోసం నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌ను ఎగ్జిబిషన్ సొసైటి ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి అందచేశారు.నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్‌ను కలిసి వారిలో సొసైటి కార్యదర్శి సురేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు కె.నిరంజన్,కోశాధికారి డాక్టర్.బి.ప్రభాశంకర్,దీరజ్ కుమార్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు వారదులుగా నిలవాలి : ఎమ్మెల్యే వివేకానంద్

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 131 కుత్బుల్లా పూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్ 1 నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్క రించారు. ఈ సందర్భంగా కాలనీలో సిసిరోడ్డు పనులను పూర్తి చేసినం దుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. లో ప్రెజర్ సమస్యను పరిష్క రించాలని, మిగిలిన నాలుగు వీధుల్లో సీసీ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ అభివృద్ధికై పాటుపడుతూ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. నూతన సంక్షేమ సంఘానికి మా మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు.కార్యక్రమంలో సత్తిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాం త్‌రెడ్డి, ముత్యాలు, వెంకటేశ్వర్‌రావు, శివనాగిరెడ్డి, ఖాసీంపీరా, జయసిం హారెడ్డి, దయాకర్, అరవింద్‌యాదవ్, సత్యం, కృష్ణరావు, వేణు, మోహ న్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సన్నీ రెడ్డి

అత్తాపూర్ అక్టోబరు29,ప్రభాతవార్త : శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సదాల సైన్నీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు మంగళవారం యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామపె ద్దల సమక్షంలో సదాల సన్నిరెడ్డిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రకటిం చారు.ఉపాధ్యక్షుడిగా పిట్టల వినయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా మల్లేల సూర్యచరణ్ రెడ్డి,కోశాధికారిగా పడమటి త్రీభువన్ రెడ్డి,సహాయ కోశాధి కారిగా నిశాంత్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సాంబ జగదీష్ యాదవ్,జెల్లా మనోజ్ యాదవ్,సదాల సాయిరాం రెడ్డి,రామోజీరావు,పిట్టల సాయి ముది రాజ్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదాల సన్నీ రెడ్డి మాట్లాడుతూ...శివరాంపల్లి అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేసి శివరాంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శివ రాంపల్లిలో జరిగే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్ల డించారు.శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ పోలీసు అకాడమి నుంచి లంగర్‌హౌస్‌కు వచ్చే రేడియల్ రోడ్డుపై హైదర్షాకోట్ వద్ద లారీ ఢీకొనడంతో బోల్తాపడ్డ ట్రాలీఆటో దృశ్యం.

నూతన కమిటీ సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పద్మానగర్ ఫేజ్ 1 కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రె స్ సీనియర్ నేత కూన శ్రీశైలంగౌడ్‌ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని కూన శ్రీశైలంగౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్‌గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివనాగిరెడ్డి, ఖాసీంపీరా, జైసింహారెడ్డి, శ్రీకాంతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రసాద్, అరవింద్, సత్యం పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో సభ్యులుగా చేరండి : దాసి నాగరాజు

నిజాంపేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపిలో చేరాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు పిలుపునిచ్చారు. బిజెపి సదస్యతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి మెంబర్‌షిప్ కార్యక్రమం బిజెపి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కొంకి రాము ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు, బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు ఎం.బిక్షపతి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దేశంలో మూడవ పర్యాయం ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేయడంతో ప్రత్యర్థి పార్టీలకు భారతీయ జనతా పార్టీపై ప్రజలకు ఎంత ప్రజాదరణ ఉందో తెలిసిందని తెలిపారు. బిజెపి పార్టీ ఏం చేసిందని ప్రత్యర్థ పార్టీలు అడిగితే.. కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్‌ను అందజేసి కోట్లాది ప్రజల ప్రాణాలను కాపాడిందని చెప్పాలని అన్నారు. 11 సంవత్సరాల బిజెపి పాలన లో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయని శతాబ్దాలుగా దశాబ్దాలుగా అపరి ష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ, ఎంతో ప్రజాదరణ పొందిం దన్నారు. ఈ కార్యక్రమంలో సచిన్, అంజి, కిరణ్, వంశీ, పండు తదితరులు పాల్గొన్నారు.

సోషలిస్ట్ క్యూబాకి అండగా నిలబడదాం : సిఐటియు

నిజాంపేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త : క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బాచుపల్లి మండలం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతఉఊ సోషలిస్ట్ క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించి న ఆంక్షలు అన్ని వెత్తివేయాలని ఐక్యరాజ్య సమితిలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సంఘీభావంగా దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అమెరికా క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున, ఇది క్యూబా యొక్క ఆర్థిక, బ్యాంకింగ్ లావాదేవీలపై విదేశీ వాణిజ్యం, ఆదాయ వనరులు, ఎనర్జీ, క్రెడిట్ లావాదేవీలకు తీవ్ర అవరోధంగా మారింద న్నారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశ్యపూర్వకంగా నిషేధాలు, పరిమితులను అమలు చేస్తుందన్నారు. క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి నిత్యావసరాల కొరత వలన్ల అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోవడమే లక్ష్యంగా పోరాడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభుదాస్, ప్రకాష్, వెంకటే ష్, సయ్యద్ జమీల్, ఎండి కలీం, ఎండి ఖలీల్, నరసింహాచారి, ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన ఉండాలి : ట్రాఫిక్ ఏసిపి

కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త: ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్‌ల ఆదేశాల మేరకు విద్యా ర్థులకు నిర్వహించిన ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం గోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహ న సదసు ్సనిర్వహించారు. ట్రాఫిక్ సిబ్బంది వాడే పరికరాలను వారికి చూపించారు. ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు సతీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S. NO. 4576 OF 2024

BETWEEN:
Mrs. Kantipudi Sita Padmavathi and Anr. ...Petitioners
AND
The Tahsildar cum Mandal Revenue Officer and 2 Ors. ...Defendants
To
1. The Tahsildar cum Mandal Revenue Officer, Banjara Hills Mandal.
2. The Greater Hyderabad Municipal Corporation, Circle No.18, Khairathabad Zone,
3. All Concerned

Please take notice that the Plaintiffs herein have filed a suit bearing O.S. No. 4576 of 2024 before the Hon'ble V Addl. Junior Civil Judge City Civil Courts At: Hyderabad, seeking for declaration of Plaintiffs as the only legal heirs of **Late Mr. Kantipudi Surya Chandra Rao.** It is stated that the Hon'ble Court, had directed the Plaintiff to issue a paper publication in respect of any objections that may arise. It is therefore requested that any person who has an objection regarding the same, may appear in person or through your counsel on **14.11.2024 at 10:30 A.M** before the Hon'ble V Addl. Junior Civil Judge City Civil Courts At: Hyderabad, failing which the case will be decided in your absence.

D. ANIKETH REDDY
Advocate
Office: 3rd Floor, Iktara, Plot Nos.10 and 11, Kavuri Hills, Guttala Begumpet, 500 033.
Ph.No.9885767577.

IN THE COURT OF THE HON'BLE XXVADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O. S. No. 467 OF 2024

BETWEEN:
1. Gujjula Vishruth Reddy, S/o. Late Gujjula Jagan Mohan Reddy.
2. Gujjula Tarun Reddy, S/o. Late Gujjula Jagan Mohan Reddy.
3. Gujjula Sangeetha Reddy, W/o. Late Gujjula Jagan Mohan Reddy
...Plaintiff
AND
Greater Hyderabad Municipal Corporation and others
...Defendants

To,
All Concern,
Please be informed that the above-named the Plaintiffs have instituted a suit seeking declaration to declare the Plaintiff No.1 as the owner and possessor of all that the Northern Side Portion of the House No. 2-2-23/41/ & 41/1/A and H. No. 2-2-23/41/1/B admeasuring 150 Sq. Yds situated at B. Rahatnagar, Bagh Amberpet, Hyderabad. i.e., Suit Schedule A Propertyand to declare the Plaintiff No.2 as the owner and possessor of all the southern side portion of House No. 2-2-23/41 & 41/1/A and H.No. 2-2-23/41/1/B admeasuring 150 Sq. Yds situated at B. Rahatnagar, Bagh Amberpet, Hyderabad i.e., Suit Schedule B Property. Further to declare Plaintiffs as Legal heirs of Gujjula Jagan Mohan Reddy. The said Suit is posted to 21.11.2024, any party concerned with the present Suit may file their Written Statement & Counters and appear before the Hon'ble Court.
Therefore, make it convenient to present yourself either in person or through the authorized agent or advocate if any concerns with the litigationbefore the above-mentioned court at 10-30A.M. on 21.11.2024. Otherwi se, the matter will take its due course.

(BY ORDER OF THE COURT)
Sd/-K. RAGHAVA RAMANA
ADVOCATE
Counsel for Plaintiffs
O/o.H. No. 401 & 402, 4th Floor, KVR Bhagawathi Pride, Himayatnagar, Hyderabad.
Email Id: raghava260@gmail.com,
Mobile No: 8019617495.

IN THE COURT OF THE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
O.S.No. 818 OF 2024

BETWEEN:
Sr Maricharla Chandra Hass & others
...Plaintiff
And
The Tahisildhar Secunderabad & Another
...Defendant
To
All Concerned.

NOTICE

Whereas the Plaintiffs have filed the above case for declaration of legal heirs of the deceased Smt.Maricharla Sarojini Bai and Shri Maricharla Ramanaiah and same is posted for appearance on 08.11.2024.

Hence if anyone has objection requested to appear before this Hon'ble Court at 10.30 AM on 08.11.2024 either in person or through your Advocate on the said date otherwise the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT
Sd/- (P.G.SHYAM SUNDER RAO)
M.RAMADEVI
Advocates
8-1-358, Dwaraka Nivas, Shivajinagar, Secunderabad.
Counsel for plaintiffs

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.
ABR/CF/No. M/HYD/496 OF 2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
MATTA BALA KISHORE & Others ...Opponents

1. MATTA BALA KISHORE, S/O BAL RAJ .M, A/A 45 YEARS H.NO.2-1-302/1/A, STREET NO:12, NALLAKUNTA, HYDERABAD. **...Opponent No.1**
2. SRINIVAS B S/O KISTAIAH .B, A/A 55 YEARS WATCHMAN, DEPARTMENT OF PHYSICAL EDUCATION, SWIMMING POOL, OSMANIA UNIVERSITY, HYDERABAD **...Opponent No.2**
3. RAJU M S/O BALAIAH.M, A/A 40 YEARS LAB ATTENDANT, O/O.THE DIRECTOR SC AND ST CELL, ADMINISTRATIVE BUILDING, OSMANIA UNIVERSITY, HYDERABAD **...Opponent No.3**
4. RAJ KUMAR S S/O SARANGAN (LATE) A/A 49 YEARS LAB ATTENDANT, UNIVERSITY COLLEGE OF SCIENCE, DEPARTMENT OF MICRO BIOLOGY, OSMANIA UNVIERSITY, HYDERABAD **...Opponent No.4**
5. PULLAGALLA MADHUSUDHAN S/O PULLAGALLA PAPAIAH A/A 51 YEARS ASSISTANT PRINTER (D.C), GOVERNMENT TEXT BOOK PRESS, MINT COMPOUND, KHAIRTABAD, HYDERABAD **...Opponent No.5**
6. KATTAIAH M S/O SAILU.M A/A 53 YEARS JUNIOR ASSISTANT (PG SECTION), EXAMINATION BRANCH, OSMANIA UNIVERSITY, HYDERABAD **...Opponent No.6**
7. MATTA MANJULA W/O MATTA BALA KISHORE A/A 42 YEARS H.NO:2-1-302/1/A, STREET NO:12, NALLAKUNTA, HYDERABAD **...Opponent No.7**

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 122913.00** (Rupees One Lakh Twenty-Two Thousand Nine Hundred Thirteen Rupees zero Paise Only) and the same is posted **26-11-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Red Hills, Near Niloufer Hospital, Hyderabad At 12:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager M/s. Suman Chit Fund (P) Ltd
Chikkadpally Branch, Chikkadpally, Hyderabad

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION HYDERABAD (SOUTH).
ABR/CF. No.322 OF2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
VENKATA SAINATH M & Others ...Opponents

1. VENKATA SAINATH M, S/O VENKATA KRISHNA.M, A/A 32 YEARS, SOFTWARE SYSTEM ENGINEER, TATA CONSULTANCY SERVICES, MADHAPUR, HYDERABAD **...Opponent No.1**
2. RAJESWARI DEVI B, W/O VENKATA KRISHNA.M A/A 59 YEARS, ASSISTANT, NATIONAL SKILL TRAINING INSTITUTE, VIDYANAGAR, HYDERABAD **...Opponent No.2**
3. SOLOMON RAJU K, S/O DEVANANDAM. K (LATE) A/A 39 YEARS, WORKSHOP ATTENDANT, NATIONAL SKILL TRAINING INSTITUTE, VIDYANAGAR, HYDERABAD **...Opponent No.3**
4. KARUNAKAR A.V, S/O NAGESWARA RAO. A A/A 53 YEARS, VOCATIONAL INSTRUCTOR, NATIONAL SKILL TRAINING INSTITUTE, VIDYANAGAR, HYDERABAD. **...Opponent No.4**
5. SUJITHA LAKSHMI M, W/O SAI KRISHNA.V A/A 36 YEARS, SENIOR SOFTWARE DEVELOPER, BIRLA SOFT LIMITED, NANAKRAMGUDA, HYDERABAD **...Opponent No.5**

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs.238280.00** (Rupees Two Lakh Thirty-Eight Thousand Two Hundred Eighty Rupees zero Paise Only) and the same is posted **19-11-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At **3:00 P.M** if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch, Ameerpet, Hyderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION HYDERABAD (SOUTH).
ABR/CF. No.323 OF2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
LALITHA M & Others ...Opponents

1. LALITHA M, W/O PRAVEEN KUMAR.P, A/A 46 YEARS, H.NO: 3-5-76/7/C, OPP. NEW BUS STAND, VEERABADRA NAGAR, NEAR LAXMI TEMPLE, SANGA REDDY-DIST. **...Opponent No.1**
2. SURESH P, S/O BALAIAH.P A/A 55 YEARS, ASST. RESERVE SUB-INSPECTOR, DIST. A R HEAD QUARTERS, SANGAREDDY - DIST. **...Opponent No.2**
3. THIRUMALAIAH M, S/O RAM CHANDRAIAH.M A/A 54 YEARS, JR. AUDITOR, LOCAL AUDIT FUND, COLLECTOR OFFICE, SANGARED-DY- DIST. **...Opponent No.3**
4. PRAVEEN KUMAR P, S/O. BALA-IAH.P A/A 48 YEARS, MEDICAL LAB TECHNICIAN, SHANTHI DIAGNOS-TICS & CLINICS, OPP. IB , BESIDE MEDPLUS, MAIN ROAD, SAN-GAREDDY DIST **...Opponent No.4**

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs.214143.00** (Rupees Two Lakh Fourteen Thousand One Hundred Forty-Three Rupees zero PaiseOnly) and the same is posted **19-11-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At **3:00 P.M** if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch, Ameerpet, Hyderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.
ABR/CF. No. M/HYD/485 OF 2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
LAXMAN M & Others ...Opponents

1. LAXMAN M, S/O KONDAIAH.M (LATE), A/A 76 YEARS, H.NO. 1-9-202/7/15, RAMNAGAR, HYDER-ABAD **...Opponent No.1**
2. RAJU G, S/O RAGHAVULU. G (LATE), A/A 50 YEARS H.NO: 12-11-1684/37/B, AMBER NAGAR, WARASIGUDA, SECUNDERABAD **...Opponent No.2**
3. PRABHAKAR D, S/O NARASIMHA. D (LATE), A/A 54 YEARS H.NO: 1-9-253/13/2/C/1, RAM NAGAR, HYDERABAD **...Opponent No.3**
4. SRINIVAS V, S/O MURALI.V (LATE), A/A 47 YEARS, H.NO: 11-3-664/106, PARSIGUTTA, SECUNDERABAD **...Opponent No.4**
5. VENKATA RISHI M, S/O LAXMAN. M, A/A 48 YEARS H.NO:7-1-124, T.P.S. KRISHNA NAGAR COLONY, GOUTAM KUNTA VILLAGE, RAM-PALLY, HYDERABAD **...Opponent No.5**

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 204006.00** (Rupees Two Lakh Four Thousand Six Rupees zero Paise Only) and the same is posted **26-11-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Red Hills, Near Niloufer Hospital, Hyderabad At 12:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager M/s. Suman Chit Fund (P) Ltd
Ranigunj Branch, Ranigunj, Secunderabad

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.
ABR/CF. No. M/HYD/501 OF 2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
KIRAN KUMAR A & Others ...Opponents

1. KIRAN KUMAR A, S/O BEESAIAH .A, A/A 36 YEARS, POLICE CONSTABLE PC-9918, EMP NO: 2608917, MAHANKALI TRAFFIC POLICE STATION, RANIGUNJ, SECUNDERABAD **...Opponent No.1**
2. PRAVEEN KUMAR G, S/O JANA-IAH. G A/A 36 YEARS, HEAD CONSTA-BLE HC-814, EMP NO: 2607662, BAN-JARA HILLS COMMISSIONER OFFICE, BANJARA HILLS, HYDERABAD **...Opponent No.2**
3. SRINIVAS G, S/O KASHAIAH.G A/A 31 YEARS, POLICE CONSTA-BLE PC-5036 , EMP NO: 2604300, NALLAKUNTA POLICE STATION, NALLAKUNTA, HYDERABAD **...Opponent No.3**
4. DURGA PRASAD R, S/O BAL RAJ.R A/A 32 YEARS, POLICE CONSTABLE PC-3447, EMP NO: 2608089, MIRCHOWK POLICE STATION, MIRCHOWK, HYDERABAD **...Opponent No.4**
5. SWARNA A, W/O KIRAN KUMAR. A A/A 32 YEARS, H.NO: 2-3-790/15/B/26, IST FLOOR, TULASI RAM NAGAR, AMBERPET , GOLNA-KA, HYDERABAD **...Opponent No.5**

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 766600.00** (Rupees Seven Lakh Sixty-Six Thousand Six Hundred Rupees zero Paise Only) and the same is posted **26-11-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Red Hills, Near Niloufer Hospital, Hyderabad At 12:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager M/s. Suman Chit Fund (P) Ltd
Abids Branch, Abids, Hyderabad

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.
**ABR/CF. No. M/HY

టపాకాయల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

-మలక్‌పేట ఇన్‌చార్జీ ఆఫీసర్ అంజిరెడ్డి

మలక్‌పేట అక్టోబరు29,ప్రభాతవార్త : టపాకాయల దుకాణదారులు నియమ,నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మలక్‌పేట ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జీ ఆఫీసర్ సారెడ్డి అంజిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.... ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని నిబంధన ప్రకారం దుకాణాల్లో 100 కిలోల టపాకాయలు మాత్రమే ఉంచుకోవాలని సూచించారు. తాత్కాలిక దుకాణాలను రేకుల షీట్స్‌తో ఏర్పాటు చేసుకోవాలని,ప్రతి షాప్ వద్ద ఇసుక,నీళ్లు,అగ్నిమాపక పరికరాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు.ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి తెలియజేయాలని పేర్కొన్నారు.ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101 ,మలక్‌పేట అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో 24 గంటలు పని చేసే నెంబర్లు 8712 699414,040-23449213కు తన నెంబర్ 8712699415 గా గాని ఫోన్ చేయాలని తక్షణమే సంఘటన ప్రాంతానికి అగ్ని మాపక సిబ్బందితో చేరుకునొ మండలను ఆర్పివేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం : అబ్రార్

నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న అబ్రార్ తదితరులు

మలక్‌పేట అక్టోబరు29,ప్రభాతవార్త : అజంపుర డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు.డివిజన్‌లోని అజంపురలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనులను ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిశీలించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున్ వర్క్ ఇన్స్‌పెక్టర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు పోరాడతాం

-తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ రెడ్డి

తుర్కయంజాల్ అక్టోబరు29,ప్రభాతవార్త : నాడు తెలంగాణ కోసం నేడు తెలంగాణ ఉద్యమకారుల కోసం కళాకారుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కందాల బాల్ దేవర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు కళ కారులు మేధావులు ఎందరో తమవంతుగా తెలంగాణ తల్లి సేవలో తమ వంతు విశేషా కృషి చేశారు.కానీ అలాంటి నిరుపేద కళకారులకు అమరుల కుటుంబాలకు ,ఉద్యమకారులకు ఎవ్వరు పట్టించుకునే వారు లేక తీవ్రమైన నిరుపేదరికంను అనుభవిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఉద్యమకారుల కోసం వారికి ఇచ్చిన హామీ కోసం నిరంతరం పోరాడుతామన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుకు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యమకారులకు,నిరుపేద కళాకారులకు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం గుర్తించి 250 గజాల ఇంటి ప్లాట్‌తో కూడిన గృహములను నిర్మించి వారి పేదిరికంను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా లేదా రాష్ట్ర ప్రభుత్వం నిధుల ద్వారా కాని ఆదుకోవాలని వారు కోరారు.

తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తుర్కయంజాల్ అక్టోబరు29,ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ వార్డు కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి,వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి కౌన్సిలర్‌తో హాజరై సమావేశం ఏర్పాటు చేయడం చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్నగూడ హెచ్ఎండిఎ లేఔట్ సర్వేనెంబర్ 471లో గల ఎకరా భూమి,ప్లాట్ నెంబర్ 11 మరియు 14లను మరియు మున్సిపాలిటీ కార్యాలయాలకు కేటాయిస్తూ పాలకమండలి తీర్మానం చేసినట్లు మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డికి తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కంబాలపల్లి ధనరాజ్,నక్క శివలింగం గౌడ్,రవీందర్ రెడ్డి,తాళ్ల పల్లి సంగీత మోహన్ గుప్తా,బొక్క గౌతంరెడ్డి,కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,పుల్లగుర్రం కీర్తన విజయానంద రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఒ.యూ నూతన వైస్ చాన్స్‌లర్ ప్రొ.కుమార్ మొలుగరంను కలిసిన డిప్యూటీ మేయర్ దంపతులు

వీసి ప్రొ.కుమార్ మొలగారంకు జ్ఞాపికను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు

తార్నాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త: ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా పదవీభాధ్యతలను స్వీకరించిన ప్రొ.కుమార్ మొలుగారంను నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వీసికి వారు పూల మొక్కను జ్ఞాపికగా అందజేశారు.

నల్లపోచమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్, బేతి ప్రత్యేక పూజలు

నాచారం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

నాచారం ఇందిరానగర్‌లో గల శ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహోత్సవ వేడుకకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు ఆద్వర్యంలో సుమారు 600 మంది భక్తులు, ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజి రెడ్డి, రాగిరి మోహన్‌రెడ్డి, ప్రకాష్, గోపి, శ్రీధర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంగా మల్కాజిగిరి నియోజకవర్గం..

-మల్కాజిగిరి పార్లమెంటు ఎంపీగా తమ అదృష్టానికి పునాది వేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-ప్రస్తుతం ఆ నియోజకవర్గ ప్రజలను మరిచారని ప్రజల ఆరోపణ

-అధికార పార్టీ ఎమ్మెల్యే లేక కుంటుపడుతున్న అభివృద్ధి పనులను

-కౌకూర్ భరత్‌నగర్ ప్రధాన రహదారి అస్తవ్యస్థం.

-నరకంగా మారిన ప్రశాంత్ నగర్ కాలనీ రహదారులు

-కౌకూర్ భరత్‌నగర్ రోడ్డు విస్తరించాలని ప్రజల అభ్యర్థన

నేరెడ్‌మెట్ అక్టోబర్29,ప్రభాతవార్త: మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు, రైల్వే ఆర్‌యూబి, ఆర్‌వోబి పనులు, అభివృద్ధి లేక మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్ ప్రజలు అల్లాడిపోతున్నారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న మల్కాజిగిరి నియోకజవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. అంటే అతిశక్తి కాదు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఇక్కడి నుండే గెలుపొంది ఏంపీగా తమ సత్తా చాటుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి బదులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపొందడంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కుంటుపడిపోయాయి. నియోకజవర్గం 9 డివిజన్లతో విస్తరించి ఉన్నది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపొందిన నాటి నుండి నేటి వరకు మల్కాజిగిరిలోని ఆయా డివిజన్ల ప్రజలు మౌలిక వసతులు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో మల్కాజిగిరి నియోజకవర్గం పెట్టింది పేరుగా ఉన్నప్పటికి అభివృద్ధిలో మాత్రం శూన్యం, విద్య వ్యవస్థ, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, రైల్వే, మంచినీటి సరఫరా, విద్యుత్, వివిధ సదుపాయాల రూపలక్పనకు స్థానిక ఎమ్మెల్యే తనదైన శైలిలో అభివృద్ధి చేసేందకు కృషి చేస్తున్నప్పటికి అధికార పార్టీ బడా నాయకుల వల్ల మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. అధికారులు చేసేదేమిలేక చెతులెత్తేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో తిరుగుతున్నప్పటికి అభివృద్ధి పనులు అధికారులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అస్తవ్యస్థంగా మారిన కౌకూర్ భరత్ నగర్ ప్రధాన రహదారి..

అస్తవ్యస్థంగా మారిన కౌకూర్ ప్రశాంత్ విహార్ కాలనీ రోడ్డు..

రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నగరంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఒకటి. ఇంటి పన్నులు, నిర్మాణ పన్నులు, వివిధ రకాల పనులు చెల్లిస్తూ ప్రజలు మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ సర్కిల్ అభివృద్ధికి తమవంతు పాత్ర నిర్వహిస్తున్నప్పటికి, ప్రభుత్వ యంత్రాంగం అధికారులు మాత్రం ఆ దిశగా అభివృద్ధి పనులపై చొరవ తీసుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ భరత్‌నగర్ ప్రధాన రహదారి విస్తరణ, నోచుకోక అక్కడి ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ప్రతి వర్షాకాలంలో ప్రధాన రహదారిలో మోకాళ్ళ లోతు వరకు నీరు నిలిచి ఉండడంతో వహానదారులు తీవ్ర ఇబ్బందులు ఎర్కొంటున్నారు. అదేవిధంగా ప్రశాంత్ విహార్ కాలనీలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం అక్కడి ప్రజలు పాములు, తేళ్ళు, కప్పలు, దోమలు, విషజీవాలతో పోరాటం చేస్తున్నారు. స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రశంత్ విహార్ కాలనీ అధ్యక్షులు కార్యదర్శులు పలుమార్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి, ప్రస్తుత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అల్వాల్ సర్కిల్ అధికారులకు పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మల్కాజిగిరి నియోజకవర్గంలోని అంతర్గత రహదారులను అభివృద్ధి పరచాలని, శాశ్వత మౌలిక సదుపాయల రూపకల్పనకు అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆయా డివిన్ల ప్రజలు, ఆయా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు కోరుతున్నారు.

చివరి కన్వియన్స్ డీడ్ ఇచ్చే వరకు కాలనీ ప్రతినిధుల వెంట ఉంటా : ఎమ్మెల్యే

వనస్థలిపురం అక్టోబరు29,ప్రభాతవార్త : బిఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని 118 జివో గురించి ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,చిట్టచివరి కన్వియన్స్ డీడ్ ఇచ్చే వరకు మీ వెంట ఉండి పోరాటం చేస్తానని ఎల్.బి నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి నివాసంలో 118 జి.ఓ గురించి ఆయా కాలనీల ప్రతినిధులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేను పార్టీ మారింది.118 జివోతో పాటు మరికొన్ని ముఖ్యమైన సమస్యల గురించి మారనని ప్రజలకు గుర్తు చేయడం జరిగింది.118 జివో గురించి టిఆర్ఎస్ ప్రభుత్వంలో పోరాటం చేయడం జరిగిందన్నారు.250 గజాని రేటు నిర్ణయించి ,చాలా వరకు ఇళ్లకు రిజిస్ట్రేషన్‌లు చేయించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కావాలనే రిజిస్ట్రేషన్‌లు ఆపిందని విమర్శించారు.గత ప్రభుత్వం ఇచ్చిన 118 జిఓను ఎందుకు ఆపారని ఎమ్మెల్యే ప్రశ్నించారు.అవగాహణ లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ మాట్లాడం సరైనది కాదన్నారు.ఎన్నికల్లో గెలిస్తే సిఎం ,డిప్యూటీ సిఎంను అవుతానని కలలు గన్ని యాష్కీని కాంగ్రెస్ పార్టీలో ఎవ్వరు దెకర్నారు.నీవు ఎవరి దగ్గర ఎంతెంత తీసుకుని అధికారులను బదిలీ చేయించావో తెలుసనని ఆరోపించారు. సిఎం నీకంటే నాకు బాగా తెలుసునని పనులు ఎలా చేయించుకోవాలో తెలుసన్నారు.త్వరలో కాలనీల ప్రతినిధులతో కలిసి సమస్య పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు పుల్లా రెడ్డి,పొగుల రాంబాబు,అమరేందర్ రెడ్డి,ధనరాజ్, దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఆదర్శనగర్‌లో పార్కు కబ్జా అరికట్టాలని స్థానికుల ధర్నా

ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త : ఉప్పల్ ఆదర్శనగర్ కాలనీలో పార్కు స్థలం కబ్జా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆదర్శనగర్ పార్కు స్థలం వద్ద కాలనీ అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి, శాఢా రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రభాకర్‌రెడ్డి, రోండ్ల పద్మారెడ్డి, సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు కొంపల్లి రవీందర్, గుడి మధుసూధన్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆదర్శ నగర్ కాలనీలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారని, సర్వే నెంబర్ 56లో పార్కు కోసం సుమారు 440 గజాల స్థలం వదిలిపెట్టారని తెలిపారు. అయితే సమీపంలో ఉండే స్థల యజమానులు పార్కు స్థలం ప్రహరిగోడ ధ్వంసం చేసి నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అనుమతికి విరుద్దంగా నిర్మించిన అపార్ట్‌మెంట్ అనుమతి రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అపార్ట్‌మెంట్‌వాసులు, స్థానికులు వాగ్వివాదం చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలకు నచ్చచెప్పి మున్సిపల్ అధికారుల వద్దకు వెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా తాము అనుమతి ప్రకారమే నిర్మించామని, తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని భవన యజమాని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఉప్పల్ ఆదర్శనగర్‌లో పార్కు స్థలం కబ్జా అరికట్టాలని ఆందోళన చేస్తున్న స్థానికులు

ప్రస్తుతం మిగిలింది 9.22 ఎకరాలు

-స్టేడియం స్థలంలో వెలుస్తున్న గుడిసెలు

-ప్రశ్నార్థకంగా స్టేడియం స్థలం

: కన్వీనర్ తాడూరి గగన్‌కుమార్

కుషాయిగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త: కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డ 199 సర్వేనెంబర్ లో స్టేడియం కోసం 12 ఎకరాల స్థలం కేటాయిస్తే కొంత స్థలం కబ్జాకు గురి కాగా మిగిలిన 9 ఎకరాల 22 గుంటల భూమి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని జమ్మిగడ్డ స్మశాన వాటిక సాధన సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ అన్నారు. స్టేడియం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో ప్రస్తుతం గుడిసెలు వెలుస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ స్థల వివాదం పై కోర్టులో జరుగుతున్న పరిణామాలన్నీ అందరికీ విధితమేనన్నారు. ప్రస్తుతం స్థలం విషయంలో చిలకమ్మా అండ్ అదర్స్ 2023 లో లోయర్ కోర్టులో వారి కేసు డిస్మిస్ అయిందన్నారు. ఆ వెంటనే హైకోర్టులో స్టేట్ కు వెళ్లారని వివరించారు. తాను వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ వేయగా అక్కడ విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కోర్టులో ఆప్పిల్ వేయగా న్యాయమూర్తి ఇరుపక్షాలు అంటే రెవెన్యూ- జిహెచ్ ఎంసి కానీ చిలుకమ్మ అండ్ అదర్స్ కానీ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట కూడదని స్టేటస్కో ఇచ్చారని గగన్ కుమార్ తెలిపారు. (ప్రస్తుతం కోర్టు విచారణలో ఉంది) ఈ విషయం కూడా అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇదిలా ఉండగా స్టేటస్కో ఉన్న స్థలంలో ప్రస్తుతం గుడిసెలు వెలుస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేలుస్తున్న గుడిసెలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే గదులుగా రూపాంతరం చెందే అవకాశం ఉందన్నారు. గతంలో స్టేడియం కోసం కేటాయించిన 12 ఎకరాల భూమి కాస్త కబ్జాకు గురవుతూ ప్రస్తుతానికి 9 ఎకరాల 22 గుంటల స్థలం చేరుకుందన్నారు. స్టేడియం స్థలం పరిరక్షణ కోసం చర్యలు తీసుకోకపోతే ప్రస్తుతం ఉన్న స్థలం కూడా కబ్జాకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో రెవెన్యూ, జిహెచ్ ఎంసి అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా గుడిసెలు వెలుస్తున్న విషయాన్ని రెవిన్యూ, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా కోర్టు ధిక్కరణ కింద జిల్లా కోర్టు దృష్టికి తీసుకువెళ్లిన పక్షంలో స్టేటస్కో ఎత్తివేసే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే అధికారులు కంచే వేసి ప్రబుత్వ భూమిని కాపాడవచ్చునని ఆయన తెలిపారు. ఈ మేరకు జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

నా ఇల్లు కాదు.. సేవాలాల్ దేవాలయం : దీప్‌లాల్ చౌహాన్

సరూర్‌నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ మిథిలానగర్ లక్ష్మీ నర్సింహ స్వామి కాలనీలో నిర్మాణం జరుగుతున్న బంజారాల ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం, బంజారాల కమ్యూనిటీ హాలే కానీ ప్రచారం జరుగుతున్నట్లుగా తన వ్యక్తిగత ఇల్లు కాదని మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ భర్త దీప్‌లాల్ చౌహాన్ స్పష్టం చేశారు. అవగాహన లేని కొందరు అదే విధంగా తనపై ఆక్కసుతో ఉన్న మరి కొందరు తనపై బురద జల్లే ప్రయత్నాల్లో భాగంగా సేవాలాల్ ఆలయ నిర్మాణాన్ని తన స్వంత ఇంటి నిర్మాణంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన కార్పొరేషన్‌కు సంబంధించిన పలువురు అధికారులు, పలువురు నాయకులతో కలిసి సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి వారికి వాస్తవ పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా దీప్‌లాల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి మంత్రి, ప్రస్తుత మహేశ్వర శాసన సభ్యురాలైన సబితా ఇంద్రారెడ్డి బంజారాల వినతి మేరకు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ నిమిత్తం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారని వివరించారు. అయితే సదరు స్థలాన్ని తాను కాజేసి స్వంత ఇంటి నిర్మాణం చేస్తున్నాడని విపక్షానికి చెందిన ఓ కార్పొరేటర్ అసత్య ప్రచారం చేయడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిర్మాణం జరుగుతున్నది తన ఇల్లు కాదని అధికారులకు, నాయకులకు చూపిస్తున్న దీప్‌లాల్ చౌహాన్

జనప్రియా కాలనీ బస్టాండ్‌ను కూల్చడంపై మాజీ ఎంటిపిసి అభ్యంతరం

సరూర్‌నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్ కాలనీ బస్టాండ్‌ను కూల్చడంపై స్థానిక మాజీ ఎంపిటిసి లలితా జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. జనప్రియా కాలనీ ల్యాండ్ మార్క్ అయిన జనప్రియా బస్టాండ్‌ను స్థానిక కార్పొరేటర్ కాలనీలో ఏ ఒక్క బ్లాక్ కమిటీకి సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ కూల్చివేతలపై జనప్రియావాసులు, బ్లాక్ కమిటీల వారు స్పందించారనీ ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలంటూ మీర్‌పేట్ కార్పొరేషన్ కమీషనర్, మీర్‌పేట్ పోలీస్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదులు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు.

విద్యార్థులు క్రీడలలో రాణించాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్‌లో జ్యోతి వెలిగించి అండర్ -17 కబడ్డీ క్రీడా పోటీల ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో అండర్ -14, అండర్ -17 జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇతర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని, శారీరక దారుడ్యాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. క్రీడాకారులు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఉప్పల్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు తగు చేయూత అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, పిడి పద్మావతి, రమేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ముశ్యం శ్రీనివాస్, మేకల మధుసూధన్‌రెడ్డి, బిక్కుమళ్ల రమేష్‌గుప్త, అన్య బాల కృష్ణ, సుక్క కిరణ్, నిరంజన్‌చారి, కడిగె శేఖర్, రాం రెడ్డి, గడ్డం పాపిరెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కామాక్షిపురంలో కార్పొరేటర్ శ్రీవాణి పర్యటన

ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త : రామంతాపూర్ కామాక్షిపురంలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలో యుజిడి లైన్ సమస్యలు ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.డ్రైనేజీ సమస్య పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, డిఇ నాగమణి, కిషన్, సూపర్‌వైజర్ మహేందర్, కాలనీ నేతలు చింతోజు శ్రీనివాసాచారి, కాలనీ అధ్యక్షుడు దుర్గేష్, నారాయణదాసు, తుమ్మల రవి, అంజయ్య, నరసింహా, శంకర్‌రెడ్డి,లింగం,రవి,లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సెల్ టవర్ ఏర్పాటు ..స్థానికుల నిరసన

రామంతాపూర్ కామాక్షిపురంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను అడ్డుకుంటున్న స్థానికులు

ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త : రామంతాపూర్ కామాక్షిపురంలో అనుమతి లేకుండా సెల్